తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం,06.05.2024 పేజీలు : 08
Follow :

# ఓటమి తాత్కాలికమే

**తెలంగాణ రాష్ట్ర ప్రజ ప్రయోజనాల కోసం పనిచేయడమే శాశ్వతం**

## తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ప్రభుత్వం మాదే... మోదీ అసూయపడేలా కంపెనీలు తీసుకువచ్చాము.

### వీణవంక ప్రజా ఆత్మీయ సమ్మేళనంలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్



జమ్మికుంట /వీణవంక. మే 5 ( జనం సాక్షి):ప్రజల ఆత్మీయ సమ్మేళనంలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ గెలుపోటములు తాత్కాలికమైనవని ప్రజల కోసం పనిచేయడమే శాశ్వతం అని బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం లోని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాతూ ఆంధ్రప్రదేశ్ నుంచి ఢిల్లీకి వెళ్లినప్పుడు నేను మళ్ళీ తెలంగాణ రాష్ట్రంలోనికే తిరిగి వస్తానని చెప్పి వెళ్లి తెలంగాణ రాష్ట్రంలోకి తిరిగి వచ్చానని అన్నారు. ఆ మాట చెప్పడానికి ఎంత ఆత్మవిశ్వాసం గుండె నిబ్బరం ఉందో మీరే తెలుసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటగా ముసలి వాళ్ళని ఆదుకోవాలని ఆసరా పెన్షన్ను 200 నుంచి 1000 రూపాయలు పెంచామని తర్వాత దానిని రెండువేల వరకు చేశామన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు 20 ఎకరాలు భూమి ఉన్న ఆసామి కూడా వలసలు వెళ్లారని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత నీళ్ల కోసం ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకూడదు అని నీళ్ల బాధ తీర్చాలని భావించి చెరువులు, బావులు నీళ్లతో నింపామన్నారు. తెలంగాణ ప్రజలకు సాగునీరు, తాగునీరు అందక గందరగోళ స్థితిలో అన్నారని అన్నారు. తెలంగాణలో ఉన్న కష్టాలన్నిటిని ఒకటొకటి తీరుస్తూ పునర్నిర్మాణం చేస్తూ వచ్చామన్నారు. రైతు బాగుండాలి వ్యవసాయ స్థిరీకరణ జరగాలని రైతులకు ఏ ఇబ్బంది జరగకుండా ఉండేందుకు అన్ని విధాల ఆలోచించి రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టామని, ఇంకా రైతుల కోసం ఉచిత విద్యుత్ తో పాటు రైతు బీమా పథకాన్ని కూడా అమలుచేసి వారిలో ఉత్సాహాన్ని నింపామన్నారు. సమైక్యాంధ్రప్రదేశ్లో 53 లక్షల టన్నుల వరి ఉత్పత్తి చేస్తే తెలంగాణలో మూడు కోట్ల టన్నులకు మించి ఉత్పత్తి చేసి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. రైతుల కోసం కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రైతులు ఇక చాలు మాకు అనే వరకు సాగునీరు అందించామన్నారు. రైతులకు ఇబ్బంది కలగకూడదని ప్రతి గింజను కూడా కొనుగోలు చేశామని, అలాగే తడిసిన వడ్లను కూడా కొనుగోలు చేసి వారిని ఆదుకున్నామన్నారు. రైతులు పండించిన పంటను దళారీల పాలు చేయకుండా ఉండేందుకు కోడి తన పిల్లలను తాను

మిగతా 2లో..



# జప్పు చేసిన నగదు విడుదల

**కోటి 75 లక్షలకు పైగా నగదు జప్తు, కోటి 64 లక్షలకు పైగా విడుదల**

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి,మే 05(జనంసాక్షి) :** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 75 లక్షల 38 వేల 772 రూపాయలను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 64 లక్షల 58 వేల 232 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు .రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 30 లక్షల 65 వేల 230 రూపాయలు, 74 లక్షల 89 వేల 137 రూపాయల విలువ చేసే 1042.19 గ్రాముల బంగారం, 6 లక్షల 13 వేల 554 రూపాయల విలువ చేసే 6730 గ్రాముల వెండి జప్తు చేయగా, ఆధారాలను పరిశీలించి 24 లక్షల 20 వేల 190 రూపాయలు విడుదల చేశామని, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 11 లక్షల 17 వేల 330 రూపాయలు జప్తు చేయగా ఆధారాలను పరిశీలించి 6 లక్షల 81 వేల 830 రూపాయలు విడుదల చేశామని అన్నారు.పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 17 లక్షల 85 వేల 500, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 32 లక్షల 98 వేల 210 రూపాయలు, చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 11 లక్షల 7వేల 950 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 55 లక్షల 88 వేల 222 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోలి 15 లక్షల 76 వేల 330 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు

# మతాన్ని అడ్డుపెట్టుకొని బిజెపి రాజకీయం

**స్ట్రీట్ కార్నర్ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 5 (జనంసాక్షి).**
వేములవాడ లోని సుభాష్ నగర్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ సమావేశాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ వేముల ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తుందని,గతంలో 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఒరగబెట్టింది ఏంటని ఆయన ప్రశ్నించారు. గతంలో కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా ఒక్కసారి వినోద్ కుమార్ కు, బండి సంజయ్ కి అవకాశం ఇచ్చారని ఈసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు అవకాశం ఇవ్వండి అని ఆయన ప్రజలను

మిగతా 2లో..

# కాంగ్రెస్‌తోనే సంక్షేమం

**పెద్దపల్లి,మే 05(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ తోనే పేదల సంక్షేమం,అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జీ,మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ ధీమా వ్యక్తం చేశారు.మరో ఇంచార్జీ రొయ్యలపల్లి మల్లేష్ గౌడ్ తో కలిసి జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇరువురు మాట్లాడుతూ దేశంలోని అన్ని రంగాలను బీజేపీ ప్రవేటీకరణ పేరుతో అమ్మకాలకు పెట్టుతున్నారని విమర్శించారు.బీజేపీకి 4 వందల సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చుతుందని ఆరోపించారు.తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సొనియా గాంధీ ఇచ్చిన వాగ్దానాలైన ఆరు గ్యారెంటీలకు ఇప్పటికే ఐదు గ్రారెంటీలు అమలు చేసినట్లు తెలిపారు. ఎన్నికల మానిఫెస్టోలో పొందపరిచిన ప్రతీ వాగ్దానాన్ని తూచ తప్పకుండా అమలు చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీని గెలుపుతోనే అన్ని వర్గాలకు సంక్షేమం సాద్య మవుతుందన్నారు.పదేల్లు పరిపాలించిన బీజేపీ ప్రభుత్వం క్రూడాయిల్ ధరలు తగ్గినా ప్రజలమీద ఆయిల్ భారాన్ని మాత్రం ఎందుకు తగ్గించలేదని ప్రశ్నించారు.బీజేపీ చేప్పేమాటలకు చేసే పనులకు పొంతన ఉండదన్నారు.ఇక బీఆర్అస్ ప్రభుత్వం పదేళ్లలో ప్రజలకు అచ్చిన హామీలను అమలు చేయకపోవడంతోనే ప్రజలు బుద్ధిచెప్పి కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టారని అన్నారు.కాంగ్రెస్

మిగతా 2లో..





## మూడో సారి ప్రధాని మోదీయే..

### ముక్తకంఠంతో నినదించిన ప్రజలు

### విస్తృతప్రచారం నిర్వహించిన బీజేపీ నాయకులు

**కోనరావుపేట(జనంసాక్షి):**మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ గెలిపే ధ్యేయంగా నాయకులు గడపగడపకు తిరిగి ప్రచారం చేశారు. అలాగే ప్రజల స్పందన నుంచీ కూడా బండికి గెలుపుకు మద్ధతుగా విశేష స్పందన లభించింది. మూడోసారి ప్రధాన మంత్రి చేయడమే అని ప్రజలు ముక్తాకంఠంతో నినదించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొట్టే రాంచంద్రం జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు ఆంబోజి లక్ష్మినారాయణ నేరెళ్ల లింబయ్య కుస సురేష్ శ్రీనివాస్ జిన్న అనిల్ నిమ్మపల్లి యూత్,సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## చేతు గుర్తుకు ఓటేయాలని ప్రచారం

కనమేని చక్రధర్ రెడ్డి



**ముస్తాబాద్ మే 5 ( జనం సాక్షి)**

ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కన మేని చక్రధర్ రెడ్డి, మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం లో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది, ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి వెలుచల రాజేందర్ రావు ను భారీ మెజర్ తో గెలిపించే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో లింగంపల్లి ఎల్లా గౌడ్, చిట్లేని అంజన్ రావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

బాల్కొండ (జనంసాక్షి): బాల్కొండ మాజీ ఇంచార్జి సర్పంచి,బిఆర్ఎస్ పార్టీ బాల్కొండ మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్,ఆయన అనుచరులతో కలిసి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో ఈరోజు మోర్తాడ్ లోని ప్రజా నిలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన వారికి కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పేద ప్రజల కోసం ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలు,ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు. అభ్యర్థి తాటిపత్రి జీవన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని ఆయన సూచించారు.పార్టీలో చేరినవారు బాల్కొండ మాజీ ఉపసర్పంచి దివాన్ వెంకటేష్,మాజీ వార్డు సభ్యులు గడ్డం రవి,సయ్యద్ ముజీబ్, నవీన్ బేగరి,మూలుగు సుశాంత్,మహమ్మద్ సోహైల్,సయ్యద్,షహబొద్దిన్,బేగరి అనీల్,ద్యావతి లింగం,ద్యావతి నగేష్ తదితరులు ఉన్నారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు సంజీవ్,నాయకులు యూనిస్,మహమ్మద్ అన్వర్,కుందారపు శ్రీనివాస్,ఇమ్రాన్ ఖాన్,నవీన్, తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్‌కు పట్టిన గతే బీజేపీకి..

**మేరు కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ప్రభుత్వ విప్**



**వేములవాడ (జనంసాక్షి):**పట్టణంలోని తెలంగాణ మేరు సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట స్థాయి మేరు కులస్తుల ఆత్మీయ సమ్మేళనం లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.గత ప్రభుత్వం వారు తమను ఏ మాత్రం పటించు కొలేదని, అసలు మా కులం ఒకటి ఉందనీ కూడా వారు గుర్తించాలేదన్నారు.మేరు కులస్తులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, అందుకు సహకరించిన ప్రభుత్వ విప్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భం గాప్రభుత్వ విప్ మాట్లాడుతు రాష్ట స్థాయి మేరు కులస్తుల ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించిన కుల పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించిన బిఆర్ఎస్ పార్టీని ఎలాగైతే పక్కన పెట్టారో దేశంలో కూడా బిజెపి ని పక్కన పెట్టాలని అందులో మీ భాగస్వామ్యం కావాలన్నారు.రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తూ ముందుకు పోతున్నామని అందులో భాగంగా రాష్ట్రంలోని 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.దేశంలో ప్రజల స్థితిగతులను వారి జీవన విధానాలను పరిశీలించడానికి భారత్ జోడో యాత్రా చేశారు.దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కుల గణన చేపడుతూ ఎవరెంత వారికి అంత అనే నినాదంతో ముందుకు పోతూన్నామనిదేశ సంపా దనను బిజెపి ప్రభుత్వం కొంతమందికే పంచి పెడు తుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తాం అన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తోడ్పాటు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్,రాష్ట్ర మేరు జేఏసీ చైర్మన్ మునిగల రాము, మేరు సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఓదెల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు మంతెన దుర్గేశ్, మోతే అనిల్, శంకర్ ,సాయి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




### టీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో దాసరి

పెద్దపల్లి,మే 05(జనంసాక్షి) : పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా పెద్దపల్లి మండలం అప్పన్న పేట,బొంపల్లి, తుర్కల మద్దికుంట గ్రామాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ని భారీ మెజారిటీ తో గెలిపించే ధ్యేయంగా పని చేయాలన్నారు...కాంగ్రెస్ పార్టీ చెప్పిన ఆరు గ్యారంటీలు ఇప్పటి వరకు ఏది కూడా నెరవేర్చలేదని అలాగే రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ కు ఓటు వెయ్యొద్దని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఇప్పటికీ ప్రజలందరూ బీఆర్ఎస్ వైపే ఉన్నారని వారికి మళ్ళీ ఒకసారి గుర్తుచేసి చెప్పాలని కార్యకర్తలకు కోరారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతి-శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య,సలెంద్ర రాములు,ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, గ్రామ శాఖ అధ్యక్షులు,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## ఒకసారి అవకాశం ఇవ్వండి

**- ప్రొఫెసర్ నతానిమేలు**

పెద్దపల్లి,మే 05(జనంసాక్షి) : ఎంపీ స్వతంత్ర అభ్యర్థిగా నతాని మేలు పోటీలో ఉన్నానని పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని ప్రజలను ఒకసారి అవకాశం ఇచ్చి చూస్తే అభివృద్ధి చేస్తానని ఆదివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్లో సమావేశం ఏర్పాటు ఏసి మాట్లాడుతూ నేను ఈ నియోజకవర్గ లో పెద్దపెల్లిలో ఒక విమానాశ్రయం మంచిర్యాలలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాను పెద్దపల్లి మంచిర్యాల్ లో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేస్తాను వైద్య కళాశాల, ప్రభుత్వ వైద్య విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తాను.. ఆదాయపు పన్ను స్లాబులు పెంచుటకు కృషి చేస్తాను మూడు పంటలు పండుటకు రైతులకు నిరంధిస్తాను ఇక్కడ ఒక ఇండటయల్ కాడార్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ కల్పిస్తాను ఐటీ రంగం అభివృద్ధి చేస్తాను అన్నారు.కర్రె మహేందర్ రెడ్డి, జంగా రమణ రెడ్డి,మాసర్ల రాజయ్య.దొడ్డి బాబు పాల్గొన్నారు.





## బి.ఆర్.ఎస్ పార్టీకి మరో భారీ షాక్

**బి.ఆర్.ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్. జడల సురేందర్**

పెద్దపల్లి,మే 05(జనంసాక్షి) : పెద్దపల్లి పట్టణంలోని ఆర్.కె గార్డెన్స్ లో ఆదివారం బి.ఆర్.ఎస్ పార్టీని వీడి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల సురేందర్ బి.ఆర్.ఎస్ నాయకులు అమలపురపు ఆనంద్, సుధాకర్ జయ ప్రకాష్, సుధాకర్ శ్రీకాంత్, దేవనంది సంతోష్, కొట్టే రవి, అడప సంతోష్, అన్వర్, రాజు, దత్తు, సంతోష్, చెలుకల సదయ్య, ఎస్.కే ఆరిఫ్, చారీ, జావేద్, సోమ శ్రీకాంత్, మాడిషెట్టి తిరుపతి, తాళ్ళ కళ్యాణ్, దేవనంది నవీన్, దేవనంది దేవరాజు, వరాల శ్రవణ్, భుత్కూరి రాజు,వారితో పాటు బి.ఆర్.ఎస్ కార్యకర్తలు.వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి, విజయాలకు కృషి చేయాలని కోరిన గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు.పార్టీ కౌన్సిలర్స్, జెడ్పీటీసి లు, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

పెద్దపల్లి(జనంసాక్షి) : జూలపల్లి మండలం, కాచాపూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన అరికొల్ల లింగయ్య అనారోగ్య కారణాల చేత ఇటీవలే మరణించగా జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ రూ.5వేల ఆర్థిక సహాయం అందించి అరికొల్ల లింగయ్య కుటుంబా నికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగిం ది. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంది చొక్కారెడ్డి, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షుడు నారగోని శంకరయ్య, అడప లక్ష్మణ్, దేవనందుల కిషన్, దాడి చిన్న కొంరయ్య, తోటపల్లి సతీష్, ఇరుకుల్ల లక్ష్మణ్, గోలే తిరుపతి, గోలే మల్లేష్, వద్లూరి శ్రీను, అట్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ తోనే పేదల సంక్షేమం అభివృద్ధి

హయాంలో నిర్మించిన ఏఒక్క ప్రాజెక్టు కూడా ఇంతవరకు చెక్కుచెదరేదన్నారు.పట్టణ అధ్యక్షుడు భూషణవేన సురేష్ గౌడ్,మాజీ ఎంపిపి గోపగాని సారయ్య గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య,టీపీసీసీ సెక్రటరీ భూషనవేణ రమేష్ గౌడ్,మైనారిటీ నాయకుడు అక్బర్ అలీ,మహిళా నాయకురాళు ఈర్ల స్వరూప కౌన్సిలర్లు తూముల సుభాష్,నెత్తెట్ల కుమార్,తాడూరి శ్రీమాన్,బొడ్డుపల్లి శ్రీనివాస్,నాయకులు, వునుగొండ శ్రీధర్ పటేల్ దొడ్డుపల్లి జగదీష్,కొలిపాక సంపత్,కుమార్ గౌడ్,నదీం,అస్లాం,కాంగ్రెస్‌శ్రేణులు పాల్గొన్నారు.

## మతాన్ని అడ్డుపెట్టుకొని బిజెపి రాజకీయం

కోరారు. 4 మసాల క్రితం నన్ను ఎమ్మెల్యేగా మీ ఆశీర్వాదంతో గెలిచానని ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్రావును గెలిపిస్తే మేము జోడేట్లుగా పనిచేస్తామన్నారు..త్రేతాయుగంలో శ్రీరాముడు వున్నాడని,మనం రాముడిని పూజిస్తలేమా రాముడు బీజేపీ వాళ్ళకే చెందిన వాడా ప్రజలు ఒకసారి ఆలోచించాలి అన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలవగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గ అభివృద్ధి కోసం విధులు కేటాయించగా వేములవాడలో 33 సంగలకు 4 లక్షలు కేటాయించనని, ఎన్నికల అయిపోగానే పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కూడ చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కౌన్సిలర్ ఇప్పప్పుల అజయ్,నాయకులు కూరగాయల కొమురయ్య,చిలుక రమేష్, కనికరపు రాకేష్,కూరగాయల శ్రీశైలం, పాత సత్యలక్ష్మి, సగ్గు పద్మ దేవరాజ్, సూగూరి లక్ష్మి లతోపాటు నాయకులు కార్యకర్తలు ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## ఓటమి తాత్కాలికమే..

కాపాడుకున్నట్టు కాపాడుకున్నామన్నారు. రైతులకు ఫ్రీ కరెంట్ కోసం 12,000 కోట్లు రైతుబంధు కోసం 15,000 కోట్లు ఖర్చు పెట్టామని వరి కొనుగోలుతో 750 కోట్లు నష్టం అయినా పర్వాలేదని 7500 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతుల వద్ద నుంచి ప్రతి గింజను కొనుగోలు చేశామన్నారు. దళితుల కోసం దళిత బంధు పథకాన్ని కూడా తీసుకువచ్చి వారి జీవితాల్లో వెలుగు నింపామని అన్నారు. దళిత బంధు పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ప్రయత్నిస్తుండగా ఎన్నికలు వచ్చాయని అన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పథకాలు నమ్మి ఓటు వేస్తే నట్టేట ముంచారని అన్నారు. కౌశిక్ రెడ్డి లాంటివాడు యువకుడని ఇంకా రాజకీయాల్లో ఎంతో ఎదిగే సత్తా ఉందని కొనియాడారు. ఇది తాత్కాలికమైన వెనకడిగేనని ప్రజల కోసం ఓడిన గెలిచిన పని చేయడమే తనకు తెలుసు అన్నారు. డిసెంబర్ 9న రైతుబంధు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు కోతలు అయినప్పటికీ రైతుబంధు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు పెట్టుబడులు వస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ కూడా అసూయపడేలా తెలంగాణకు పెట్టుబడులు తమ పాలనలో వచ్చాయన్నారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు కూడా గడవకముందే ప్రజలు పాలనను అసహ్యించుకుంటున్నారని, కాంగ్రెస్ అసమర్థ పాలన చూసిన తెలంగాణ మరోసారి తిరగబడిందని అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, పిఏ సిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్, జమ్మికుంట అర్బన్ పార్టీ ప్రెసిడెంట్ టంగుటూరు రాజ్ కుమార్ , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జక్కుల చెరువులో పడి నిరుద్యోగి మృతి



**ఎల్లారెడ్డిపేట, మే 05, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన నిరుద్యోగి ఆకుల లవ కుమార్ (24) ఆదివారం తెల్లవారు జామున గ్రామంలోని జక్కుల చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల వివరాల మేరకు ఆకుల ఆంజ నేయులు – వనజ దంపతులకు ఇద్దరు కొడుకులు. మృతుని తండ్రి ఆంజనేయులు కరోనా బారీన పడి మృతిచెందాడు. పెద్దకొడుకు బ్రతుకు తెరువు రీత్యా మలేషియా దేశానికి వెళ్లా డు. రెండవ కొడుకు ఆకుల లవ కుమార్ ఎంబిఏ వరకు చదువుకొని ఉద్యోగం రాక ఖాళీగా ఉన్నాడు. నెల రోజుల క్రితం తల్లితో చిన్న గొడవ కావడంతో ఏప్రిల్ 07వ తేదిన ఇంటి నుంచి బయలుదేరి ఆదివారం ఉదయం జక్కుల చెరువులో శవమై తేలాడు. జక్కుల చెరువు గట్టు పైన ద్విచక్రవాహనం నెం. టిఎస్05 ఎఫ్‌కే7619 నిలిపి ఉండడంతో స్థానికులు గమనించి 100కు ఫోన్ చేసి పోలీసులకు తెలిపారు. స్థానికులతో పాటు ఆంధ్రజ్యోతి విలేకరి గౌరి శంకర్ చెరువులో వెతకగా శవం బయట పడింది. చేతికి వచ్చిన కొడుకు శవమై కనిపించడంతో తల్లి వనజ రోదిస్తున్న తీరును అందరికి కంట తడి పెట్టించింది. బొప్పాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లి వనజ మాట్లాడుతూ తన కొడుకు ఆత్మహత్య చేసుకునే అంత పిరికివాడు కాదని మృతిపై అనుమానాలు వ్యక్తం చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతికి గలచేస్తున్నారు.

## ఫోటో గ్రాఫర్స్ నూతన అధ్యక్షుడిని సన్మానించిన జడ్పిటిసి



**ఎల్లారెడ్డిపేట, మే 05, (జనం సాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జడ్పిటిసి కార్యాలయంలో ఎల్లారెడ్డిపేట మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అజీముద్దీన్‌ను జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానిం చారు. ఫోటో, వీడియో గ్రాఫర్స్‌కు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని జడ్పిటిసి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పిల్లి రేణుక, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, ఎల్లారెడ్డిపేట పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సందీప్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు ఎనగందుల నరసింహులు, పిల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా తోట రాజారాం



**మల్లాపూర్ మే05 (జనంసాక్షి)**మల్లాపూర్ మండల నూతనంగా లయన్స్ క్లబ్ కార్యవర్గాన్ని రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. మండల కేంద్రంలోని శ్రీ వాసవి మాత ఆలయంలో ఏర్పాటు చేసిన లైన్స్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షునిగా తోట రాజారాం, కార్యదర్శిగా సుతారి రాజేందర్, కోశాధికారిగా మార్గం రాజేశ్వర్, ఉపాధ్యక్షులుగా తోట రాజ రెడ్డి, క్యాతం సురేష్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా దారిశెట్టి చిన్నారెడ్డి, పి ఆర్ ఓ గా ముత్యాల రమేష్ ను ప్రకటించి సంబంధిత నియామక ఉత్తర్వులను అందజేశారు. అనంత వీరికి ఘనంగా సన్మానించారు. ఇక్కడ క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్, కార్యదర్శి తోటరాజిరెడ్డి, కోశాధికారి ఇర్రీ జయపాల్ రెడ్డి, రీజియన్ కార్యదర్శి రుద్ర రాంప్రసాద్, మాజీ అధ్యక్షుడు దేవ మల్లయ్య, సభ్యులు మహమ్మద్ రఫీ, మిట్టపల్లి మహేష్ రెడ్డి, మోర సతీష్, పుప్పల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలు నీటి మీద రాతలు



**ముస్తాబాద్ మే 5 ( జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలో పాటు వివిధ గ్రామాలలో మైనార్టీ సోదరులతో సమావేశం ఏర్పాటు చేసి న మాజీ ఉమ్మడి జిల్లా కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా మాట్లాడుతూ, 100 రోజులలో ఆర్ గ్యారంటీలు అమలు చేస్తా అని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు పంగ నామాలు పెట్టాడు, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు 4000 ,పింఛన్ ఇస్తానన్న మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్తో గెలిపించాలని కోరారు గడపగడపకు ప్రచారంలో పాల్గొన్న మైనార్టీ సోదరులు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మైనార్టీ సోదరులు, మాజీ మండల కో ఆప్షన్ ఎండి అన్వర్, ఎండి సంజు, మైనార్టీ సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు


## ప్రజల మద్దతు బిజెపికి ఉంది మెరుగు అంజ గౌడ్




**ముస్తాబాద్ మే 5( జనం సాక్షి)**భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో.ఎన్నికల ప్రచారంలో భాగంగా బండి సంజయ్ అన్నకు మద్దతుగా బిజెపి మండల అధ్యక్షులు మెరుగు అంజి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు .గోపాల్ పల్లి,చిప్పలపల్లి గ్రామంలో గడపగడపకు ప్రచారం చేసి ఈ సందర్భంగా అంజగౌడ్ మాట్లాడుతూ బిజెపిని మళ్లీ మూడోసారి అధికారంలోకి తేవాలని అభివృద్ధిని కొనసాగించాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజల నుంచి బిజెపికి అనూహ్య స్పందన వచ్చింది ఎన్నికలలో బిజెపికి 400 సీట్లు వచ్చే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఈ సందర్భంగా సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో , జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పౌర్ణ క్రాంతి, బాద నరేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు వారి వెంకటేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు చిగురు వెంకన్న, మహిళా మోర్చా అధ్యక్షురాలు మహేశ్వరి, %ూ% మోర్చా అధ్యక్షుడు మోహన్ నాయక్, పి ఎస్ ఎస్ డైరెక్టర్ గిరిధర్ రెడ్డి, శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు మెంగారి మహేందర్, ఎదునూరు గోపి, నామాపూర్ ఉపసర్పంచ్ తిరుపతి, జిల్లాల మల్లేశం, మీస శంకర్, సత్తయ్య, కదిరి తిరుపతి, కళ్యాణ్ ,సుద్దాల స్వామి, ఓరగంటి సత్యం, , వురాడి రాజు,బుర్ర శీను, స్వామి, మీస శీను, అజయ్, బాబు, ఎల్లం,, గణేష్, తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మ దేవాలయంలో దొంగలు పడ్డారు

**ముస్తాబాద్ మే 5 ( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో శని వారం రాత్రి పెద్దమ్మ దేవాలయం తాళం పగలగొట్టి పెద్దమ్మ మెడలో గాల పుస్తె మరియు మట్టెలను దొంగలు ఎత్తుకెళ్లినట్లు మాజీ సర్పంచి గాడిచర్ల దేవయ్య తెలిపారు, సంగ్రస్థలానికి స్థానిక ఎస్సై పోలీస్ సిబ్బంది పూర్తిస్థాయిలో పరిశీలి ంచినట్లు తెలిపారు , ముదిరాజ్ సంఘం సభ్యులు గాడిచర్ల రామచంద్రం గాడి చర్ల వెంకట నంసయ్య జరవి కుల సభ్యులు పాల్గొన్నారు



## ఇంటింటి ప్రచారం చేసిన బిజేపి నాయకులు




**శంకరపట్నం,మే05(జనం సాక్షి):**మండలంలోని లింగాపూర్ గ్రామంలో కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు దండు కొమురయ్య, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి,ఎంపిటిసి మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్, మండల ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్, నాయకులు దొంగల రాములు, మండల కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు నాగండ్ల ఐలయ్య, మండల ఓపిసి మోర్చా అధ్యక్షులు గౌరవేణి శ్రీనివాస్ ,బూత్ అధ్యక్షులు పచ్చిమట్ల అనిల్ ,ఎడ్ల మహేష్ సీనియర్ నాయకులు అంతం భాస్కర్ రెడ్డి ,పచ్చిమట్ల శ్రీనివాస్ ,నాంపల్లి రాజు ఉపాధ్యక్షులు సందెల రంజిత్, అంతం రాజిరెడ్డి పాల్గొన్నారు.

## వీణవంకలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

### బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

### హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ ఒడితల ప్రణవ్ బాబు



**వీణవంక మే 5 (జనం సాక్షి)**వీణవంక లో మాజీ సీఎం కేసీఆర్ బసచేసిన రోజే వీణవంక మండల కేంద్రానికి చెందిన చల్లూరు గ్రామానికి చెందిన నాయకులు కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోఆదివారం సుమారు 400 మంది కార్యకర్తలు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో స్వాగతించి వీరికి ఆహ్వానం పలికిన హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో అందరం ఒకే కుటుంబ సభ్యులమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ ఇందిరమ్మ పాలన కావాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ కార్యకర్తలుగా కష్టపడి పని చేయాలని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల కంటే హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ తీసుకురావాలని వీణవంక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పోటీపడి ఓట్లు సాధించాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న విశ్వాసంతోని నా మీద ఉన్న నమ్మకంతోని కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కొత్తపాతాన్ని తేడా లేకుండా అందరం సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని కాంగ్రెస్ కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఉండాలని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల కంటే హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త పైన ఉందన్నారు.పది సంవత్సరాల కాలపాటు కేంద్రంలో నరేంద్ర మోడీ.రాష్ట్రంలో కెసిఆర్ అధికారంలో ఉన్నప్పటికీ హామీలు ఇవ్వడం తప్ప వాటిని నెరవేర్చిన పాపాన పోలేదని ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను పూర్తిగా రద్దు చేసే ఆలోచనలో ఉన్నారని ఇది పూర్తిగా విరుద్ధమని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు.ఎక్కేటి రఘుపాల్ రెడ్డి.కొమ్మిడి రాకేష్ రెడ్డి.ఎండి సాహెబ్ హుస్సేన్.చింతల శ్యాంసుందర్ రెడ్డి.నల్ల కొండల్ రెడ్డి.మాదాసి సునీల్.ఎండి రజాక్.గంజి కుమారస్వామి.ఏలే మధుసూదన్.బోధస్ కొమురయ్య .తాండ్ర లక్ష్మణ్.ఓరం శ్రీనివాస్.అఖిల్.భాస్కర్.సునీల్.రాజయ్య. తోపాటు నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండా ఎగురాలే

## కొప్పుల ఈశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలే

## జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి గడ్డపై గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని రాజాగృహా లో మంథని నియోజకవర్గ ముఖ్యనాయకులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి పార్లమెంటు ఎన్నికల్లో భీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు దిశగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన నాలుగుమాసాల్లో జరిగిన స్థితిగతులపై ప్రజలకు వివరించాలని, అబద్దాలు,మోసపూరిత కాంగ్రెస్ మాటలను నమ్మవద్దని ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో ప్రతి నాయకుడు కార్యకర్తలా కష్టపడి పనిచేస్తేనే ఫలితం ఉంటుందన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను బారీ మెజార్టీతో గెలిపించుకోవాలని, ఆ దిశగా ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలన, సంక్షేమ పథకాల అమలును ప్రజలకు వివరిస్తూ కొప్పుల ఈశ్వర్‌కు ఓటు వేసి గెలిపించేలా కృషి చేయాలని ఆయన సూచించారు

# అ 'పూర్వ' విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**యైటింక్లయిన్ కాలని మే 05 (జనంసాక్షి) :** పట్టణములోని శ్రీవాణీ విద్యానికేతన్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 1995 -2002 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు కలిసి పాఠశాల కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మణ్ కుమార్, భాగ్యలక్ష్మి, రేణుక, తిరుపతి, మల్లేశం, శ్రీనివాస్ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పట్టుదల కృషితో పూర్వ విద్యార్థులు వారి తల్లిదండ్రుల సహకారంతో వివిధ రంగాలలో ఉన్నత స్థానాలను పొంది ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, అడ్వకేటుగా, ఉన్నత పదవులలో స్థిరపడి సమాజంలో మంచి గుర్తింపు పొందినందుకుగాను చాలా సంతోషంగా ఉందన్నారు. ఆనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకుని పాఠశాలలో చదివిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఎవరు ఎక్కడ స్థిరపడినారో తెలుసుకున్నారు. ఆనంతరం పూర్వ విద్యార్థులతో కలిసి విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో బండారి శ్రీనివాస్, రాజ్ కుమార్, రామకృష్ణ, గూళ్ల సౌజన్య, వనిత, లలిత తదితరులు పాల్గొన్నారు.

## రేపు మంథనిలో రాజస్థాన్ సీఎం బహిరంగ సభ

బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి

**మంథని, (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా మంగళవారం రోజున పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ఇండియన్ గ్యాస్ గోదాం ఎదురుగా గల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ కు ముఖ్య అతిధిగా రాజస్థాన్ ముఖ్య మంత్రి భాజన్ లాల్ శర్మ పాల్గొంటారని ఈ సభకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వేలాది గా తరలి వచ్చి విజయవంతం చేయలని బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

# కాలనిలో ఆర్టీసీ కార్గో పాయింట్ ప్రారంభం



యైటింక్లయిన్ కాలని మే 05 (జనంసాక్షి) : పట్టణములో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్గో పాయింట్‌ను ఆర్టీసీ ఉద్యోగులు ప్రారంభించారు. ఆదివారం తెలంగాణ చౌరస్తాలోని గాయత్రీ సెల్ వరల్డ్ షాప్‌లో ఆర్టీసీ కార్గో సేవలను ప్రారంభించి మాట్లాడారు. గాయత్రీ సెల్ వరల్డ్‌లో ఆర్టీసీలో వచ్చే ప్రతియొక్క పార్శల్‌ను గాయత్రీ షాప్‌కు చేరవేయడం జరుగుతుందని, దీనిని కాలని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఇట్టి కార్గో ద్వారా ఏలాంటి వస్తువులైనా, పార్శలైనా దూర ప్రాంతాలకు పంపవచ్చునని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆర్టీసీ సిబ్బంది పేర్కొన్నారు. కార్గో సెంటర్ నిర్వహకులు గాయత్రీ శ్రీనివాస్, ఆర్టీసీ సిబ్బంది తంగేళ్ల రాంరెడ్డి, మారెల్లి రవీందర్ రెడ్డి, కండక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి




**యైటింక్లయిన్ కాలని మే 05 (జనంసాక్షి) :** పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టణ కాంగ్రెస్ శ్రేణులు ప్రజలను కోరారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి స్థానిక తెలంగాణ చౌరస్తాలో ప్రచారం నిర్వహిస్తూ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో, ఎంఎల్ఏ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు తెలంగాణ చౌరస్తాలోని క్వార్టర్స్, షాపుల యాజమానులను కలిసి చేతి గుర్తు ఓటేయ్యాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీదల పార్టీ బడుగు బలహీన వర్గాలకు భరోసా ఇచ్చే పార్టీ ప్రతి ఒక్క ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ కులాలకు చేయూతనిచ్చే పార్టీ స్వచ్ఛందంగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినీ గెలిపించుకొని ప్రతి ఇంట ప్రభుత్వం అందజేసే పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా కాంగ్రెస్ పార్టీ ముందుండి ప్రతి కార్యకర్త ప్రతి ఒక్కరిని గుర్తించి అమలు చేయించే బాధ్యతను తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి ఏ విధంగానైతే నమ్మకంతో రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్‌ని గెలిపించుకున్నామో అదే విధంగా యువకిశోరం వంశీకృష్ణను కూడా గెలిపించుకొని మన పిల్లల భవిష్యత్తు కొరకు ముందడుగు వేయాలన్నారు. రామగుండం ప్రాంతాన్ని ఒక మోడల్ సిటీగా మార్చుకోవాలి అప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పుడు మక్కాన్ సింగ్ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకొని ముందుకు పోవాలని అదే కాకుండా సింగరేణి సంస్థలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చినటువంటి వాగ్దానాలు త్వరలో అమలు చేసే విధంగా మన ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు పెద్దలతో మాట్లాడి త్వరలో మంచి ప్రతి కాంట్రాక్టు కార్మికులు జీతాలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# జూలపల్లి లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**కమాన్ పూర్, (జనంసాక్షి ) :** పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కమా న్పూర్ మండలం జూలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఆదివారం ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. చేతి గుర్తుకు ఓటు వేసి వంశీకృష్ణని భారీ మెజార్టీతో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్యాల రాయమల్లు చొప్పరి సంతోష్ఠి చొప్పరి రాజయ్య గడ్డం మదనయ్య అడ్డంగుల కొమురయ్య గడ్డం చిన్న మదినయ్య మహమ్మద్ తాజ్, పెద్ద సంఖ్యలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేహాబేగంను సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



**ఎడపల్లి, మే 5 ( జనంసాక్షి ) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్ధతుగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఎడపల్లి మండలం నెహ్రూనగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గ్రామ ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. గ్రామంలో నేహాబేగం అనే అమ్మాయికి రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ లో మెడల్స్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బిల్ల రామ్మోహన్, నెహ్రూనగర్ మాజీ సర్పంచ్ అమానుల్లా షరీఫ్ లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన జమ్మికుంట లోని అంబేద్కర్ కాలనీవాసులు

**జమ్మికుంట మే 5 (జనం సాక్షి)** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులోని (అంబేద్కర్ కాలనీ) బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వొడితల ప్రణవ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గుల్లి ప్రతాప్, కనకం తిరుపతి, వడ్డూరి శ్రీనివాస్, ఇల్లందుల శ్రీనివాస్, ఇల్లందుల భద్రయ్య, వడ్లూరి సంపత్, దేవేందర్, ఇల్లందుల కిషోర్, ఉదయ్, మహేష్, రాజు, జగన్, సతీష్, వెంకటేష్ ,వడ్లూరి కిషోర్ ,తో పాటు దాదాపు 50 మంది బి.ఆర్.ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరికలొ వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ 23వ వార్డు కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకరి రమేష్ తదితరులు ఉన్నారు.

# కమాన్ పూర్ లో కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



**కమాన్ పూర్, (జనంసాక్షి ) :** పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కమాన్పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుకు ఓటు వేసి వంశీకృష్ణని భారీ మెజార్టీతో గెలిపించాలని సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎస్ఎస్ అన్వర్ , సింగిల్ విండో చైర్మన్ ఇనుగంటి భాస్కరరావు, నాయకులు గాండ్ల మోహన్, రంగు సత్యం, దాసరి గట్టయ్య, మల్యాల తిరుపతి, కుక్క రవి, అంబీరు శ్రీనివాస్, సయ్యద్ ఇక్బాల్, చింతపండు మధు, కొంతం శ్రీనివాస్, గడప కృష్ణమూర్తి , కిషన్ రెడ్డి, పెండ్లి శేఖర్, బొజ్జ సాగర్, ఇంతియాజ్ తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ యేన్డీయే కూటమి అభ్యర్థులను ఓడించండి



**రామగుండం, మే 5, (జనంసాక్షి) :**అంతర్గాం మండలంలోని పెద్దంపేట్ గ్రామంలోని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో కేంద్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా నాయకులు మేరుగు చంద్రయ్య అధ్యక్షతన 18వ పార్లమెంట్ ఎన్నికల సమీక్ష జనరల్ బాడీ సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మతోన్మాద ఫాసిస్టు ప్రజా వ్యతిరేక బిజెపి నరేంద్ర మోడీ యేన్డీయే కూటమిని ఓడించి ప్రజల కోసం ప్రజా ఉద్యమాలలో పాల్గొనే ప్రజాస్వామిక అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు.మోడి గత 10 సంవత్సరాలలో ప్రజలకు చేసింది ఏమీలేదని.నిరుద్యోగం పెరిగిపోవాటంతో పాటు.రైతు వ్యతిరేక చట్టాలను.కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను తీసుకువచ్చి. దేశంలో అల్లకల్లోలం సృష్టిస్తున్నాడనీ దేశ సంపదను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తున్నారని దుయ్యబట్టారు. దేశ ప్రజలందరు ఐఖ్యతతో ఉండి పార్లమెంట్ ఎన్నికల్లో మోడి పాపిష్టు పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి మల్లేష్, నాయకులు లింగమూర్తి.తిరుపతి. సతీష్, ఈ.బాబు, శంకర్, రామ స్వామి, రాజేశం, అమృతమ్మ, రాజక్క, పి. శంకరక్క. రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

### మంథని సింగిల్విండో కొత్త శ్రీనివాస్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా గడ్డం వంశీకృష్ణను గెలిపించుకొని కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కోరారు. ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శీను బాబు ఆదేశాల మేరకు ఆదివారం మంథని మండలం భట్టుపల్లి, ఖాన్సాయిపేట గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. నాయకులు శ్రీనివాస్ సడువలి, కొండ మహేందర్, మధు, శంకర్, మంథని లక్ష్మణ్, గడ్డి కుమార్, పల్లా రాము,కనవేన మల్లేష్, రత్నాకర్, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నేతల విస్తృత ప్రచారం



**ముస్తాబాద్ మే 5 (జనం సాక్షి)**పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో మండల ఇంచార్జ్ గజ్జల రాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం. గడప గడపకు ఓటర్లను చైతన్య వంతులు చేస్తూ వెలిచాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది.చేతి గుర్తుపై.ఓటేసికాంగ్రెస్ పార్టీ ఇచ్చి నా హామీలను నెరవేస్థితుంది పథకాలను అమలు చేసేందుకు .బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఇందిరమ్మ రాజ్యం సాధింప చేయాలని ప్రతి ఓటరు కలిసి బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అన్యాయాలను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, జిల్లా నాయకులు కొండం రాజిరెడ్డి ఉచిడి బాల్రెడ్డి ,యూత్ కాంగ్రెస్ రంజాన్ నరేష్ ,ఎన్ ఎస్ వి ఐ మిరుదొడ్డి భాను ,బీసీ సెల్ షీల ప్రశాంత్, గుండం అభిలాష్, ఆగుల్ల రాజేశం ,డీటీ నర్సింలు, మండల కోఆప్షన్ షాదుల్ పాప, బండి శ్రీకాంత్ ,ఆరుట్ల తిరుపతి, ప్రతాపరెడ్డి ,మొక్క నరసయ్య, కొండయ్య ,తలారి నర్సింలు, నల్ల బుచ్చయ్య, మహేష్, బాలెళ్ళు, రాజయ్య, నాంపల్లి ,తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా సేవ చేసిన వ్యక్తి బుద్దె రాజేశ్వర్ ఆయన సేవలు చిరస్మరణీయం



**బోధన్, మే 5 ( జనంసాక్షి ) :** పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేసిన వ్యక్తి బుద్దె రాజేశ్వర్ అని బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి, బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి మండల వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం సాలూర మండల కేంద్రంలో స్వర్గీయ బుద్దె రాజేశ్వర్ సంస్కరణ సభను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, బుద్ధె రాజేశ్వర్ ఆనతి కాలంలోనే జనం మెచ్చిన నాయకుడిగా ఎదిగారని వారు కొనియాడారు. ఏ నిరుపేదకైనా అత్యవసర వేళలో ఆసుపత్రికి తీసుకెళ్లి వారి బాగోగులు చూసుకునే నాయకుడిగా బుద్ధె రాజేశ్వర్ గుర్తింపు పొందారని వారు స్పష్టం చేశారు. నిజమైన నాయకత్వానికి నిదర్శనం బుద్ధె రాజేశ్వర్ అని అన్నారు. ఆయన గొప్పతనానికి విలువకట్టలేనిదన్నారు. టిడిపి పార్టీలో తమతో బుద్దే రాజేశ్వర్ ది 30 సంవత్సరాల అనుబంధమని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు గుర్తు చేసుకున్నారు. ఈ ప్రాంతానికి వచ్చినప్పుడల్లా ఆయనను కలిసే వారమని అన్నారు. సాలూరా లిఫ్ట్ కోసం ఎంతో శ్రమించారని పేర్కొన్నారు. ప్రజా జీవితంలో చివరి వరకు గడిపిన వ్యక్తి బుద్దె రాజేశ్వర్ అని పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆయన మరణ వార్తను తాను నమ్మలేకపోయానన్నారు. రాజకీయంగా ఎదిగిన ఆయనకు సన్మాన సభ చేయవలసి ఉండగా సంస్మరణ సభ చేయడం తీవ్రంగా కలిచి వేస్తుందన్నారు. టిడిపి పార్టీలో నమ్ముకున్న వ్యక్తిగా పనిచేశారని ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అందరిని కలుపుకుని పోయే తత్వం బుద్ధె రాజేశ్వర్ ది అని అన్నారు. జనం కోసం నిరంతరం తపించిన వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మ శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగాశంకర్, మాజీ ఏఎంసి చైర్మన్ వీఆర్ దేశాయి, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ శరత్ గంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సతీమణి గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయం

### రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్



**రామగుండం, మే 5, (జనంసాక్షి) :**పెద్దపల్లి పార్లమెంట్ గడ్డమీద కాంగ్రెస్ జండా ఎగరటం. గడ్డం వంశీ కృష్ణ గెలవటం ఖాయం అయిపోయిందని. రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మఖాన్ సింఘ్ అన్నారు. ఆదివారం అంతర్గాం మండలంలోని ,ఎగ్లాస్పూర్. సోమనపల్లి. ఆకనపల్లి. బ్రాహ్మణపల్లి.పొట్యాయాల,ఇసంపేట, మద్దిర్యాల గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా అయన గెలుపు కోసం ఉపాధి హామీ కూలీలను. గ్రామ ప్రజలను కలుస్తూ మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేతుగుర్తుకు ఓటు వేయాలని కోరారు.లిఫ్ట్ ఇరిగేషన్ పత్తిపాక రిజర్వాయర్.కుక్కల గూడూరూ.బండలవాగు ప్రాజెక్టు కోసం రూ.350కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తామని అన్నారు.గతంలో అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస నాయకులు ప్రజలను నిండా ముంచారని.ఇప్పుడు ఎ మొహం పెట్టుకొని ఓట్లు అడగడానికి ప్రజల ముందుకు తిరుగుతున్నారో ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు.ఆగస్టు 15వ తేదీన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తమని.వర్షాకాలం పంట నుండి రైతులకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ఆధారంగా ప్రతి పంటకు మద్దతు ధరతో పాటు చట్టబద్ధత కల్పిస్తామని, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు వేస్తామన్నారు.ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించాడు తప్ప. కనీసం పని దినాలు కూడా పెంచలేదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ ప్రజలందరూ ఎంపీగా ఒక్క అవకాశం ఇవ్వండి రామగుండం నియోజకవర్గం. అంతర్గం మండలానికి పూర్తిస్థాయిలో అభివృద్ధి ఏ విధంగా ఉంటదో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సహకారంతో చేసి చూపిస్తానని అన్నారు.బిజెపి.టిఆర్ఎస్ పార్టీలను బొంద పెట్టే సమయం ఆసన్నమైందని.మీ యొక్క అమూల్యమైన ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీలలో. ఐదు గ్యారంటీలను పూర్తి చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఉపాధి హామీ కూలీలు, రైతులు, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## బిజెపి, బీఆర్ఎస్ లకు ఓటు అనే ఆయుధంతో గుణపాఠం చెప్పాలి

### నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తాం

**మల్లాపూర్ మే05(జనంసాక్షి )**ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని బిజెపి బీఆర్ఎస్లకు ఎంపీ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో తగిన గుణపాఠం చెప్పాలని నిజాంబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి తాట్పర్తి జీవన్ రెడ్డి ఆదివారం కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మల్లాపూర్ మండల కేంద్రంలో కనక సోమేశ్వర ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ త్వరలోనే సుగర్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తామని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వమే సుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించిందని బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఫ్యాక్టరీని మూసివేసిందని దీనిని ప్రారంభించే బాధ్యత కాంగ్రెస్కు మొదటి విడతలో ఉందని, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల మయంగా మార్చారన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన దేయమన్నారు. అలాగే బాదనకుర్తి వంతెన ఇతర నిర్మాణాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని జరిగాయని గుర్తు చేశారు . ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి జువాడి నర్సింగరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కల్వకుంట్ల సుజీరావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలా జలపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, మాజీ జెడ్పిటిసి నాణెం రాజారెడ్డి, నాయకులు బాపురెడ్డి, రాజశేఖర్, రఫీ, శ్రీనివాస్ ,కోటగిరి ఆనంద్, లక్పత్ రెడ్డి, నూతిపెల్లి రాజం, బండారి రమేష్ ,జీవన్ రెడ్డి, లక్ష్మారెడ్డి ,తిరుపతి ,మల్లయ్య, భూమయ్య ,సురేష్ ,రఘు, చంద్రశేఖర్ ,లక్ష్మారెడ్డి ,గడ్డం శ్రీనివాస్ రెడ్డి ,రాజేందర్, కొంపల్లి రాకేష్ ,గడ్డ అశోక్, నరసయ్య, రాజేశం, ప్రతాప్, దేవయ్య ,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో జాన్కంపేట్ గ్రామస్తుల భారీ చేరికలు




**ఎడపల్లి, మే 5 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలంలోని జానకంపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 60 మంది నాయకులు కార్యకర్తలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్, నాయకులు బిల్లా రామ్మోహన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ లోని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నివాసంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ చెందిన జయవర్ధన్ గౌడ్, తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు, యువకులు, అందరు కలిసి గత శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఓడ కొట్టడం జరిగిందని, అదేవిధంగా ఎంపీ ఎన్నికల్లో బిజెపి నీ ఓడగొట్టడం జరుగుతుందన్నారు, బిఆర్ఎస్, బిజెపి గత పది సంవత్సరాలు ప్రజలకు ఎటువంటి సంక్షేమ పథకాలు, అభివృద్ధి చేయలేదని దాన్ని దృష్టిలో ఉంచుకొని జాన్కంపేట్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. పార్టీలో చేరిన వారందరికీ సాదరంగా స్వాగతం పలుకుతున్నట్టు ఆయన తెలిపారు. పార్టీలో చేరిన నాయకులు బాలరాజ్ గౌడ్, మారుతి గౌడ్, వడ్డెర సంఘం నాయకులు గుంజ పోశెట్టి, జాన్, నరసయ్య, శ్రీనివాస్, బొంత పోశెట్టి, గౌడ సంఘం నాయకులు, కృష్ణ గౌడ్, సుమన్ గౌడ్, రామా గౌడ్, సాయిబాబా గౌడ్, మధుసూదన్ గౌడ్, యాదేశ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జానకంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షుడు చేపూరి గంగా కిషోర్, గ్రామ మైనార్టీ శాఖ అధ్యక్షుడు తాహెర్ తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కమ్మర్పల్లి మే05(జనంసాక్షి)** మండల లంలోని హాసకొత్తూర్ గ్రామంలో 1997-1998 సంవత్సర 10వతరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం రోజున ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని పూర్వ విద్యార్థులు తెలపడం జరిగింది. 25 సంవత్సరాల తర్వాత స్నేహితులంతా తమ కుటుంబ సభ్యులతో కలుసుకోవడం వారితో ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులైన ప్రతాప్ రెడ్డి, నాగయ్య,రుక్మయ్య, పురుషోత్తం శర్మ,సురేష్ బాబు, ధర్మారెడ్డి,లింబాద్రి,గంగారం, ప్రతాప్ గౌడ్ ,విజయలక్ష్మి, బాబురావు,అంజయ్య సార్లకు ఆత్మీయ సత్కారం చేసి దీవెనలు తీసుకున్నారు. పూర్వపు విద్యార్థులను 25 సంవత్సరాల తర్వాత చూసిన ఉపాధ్యాయులు సైతం ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందం వ్యక్తం చేశారు.

## బెల్లాల్, ఆమ్దాపూర్ గ్రామాలలో ఎమ్మెల్యే ప్రచారం



**బోధన్, మే 5 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం బెల్లాల్, ఆమ్దాపూర్ గ్రామాలలో ఆదివారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, టిఆర్ఎస్ సర్కార్ హయాంలో ప్రజలకు లేనిపోని వాగ్దానం అందించి మోసం చేశారన్నారు. కోట్లాది రూపాయల అవినీతితో కాళేశ్వరం వంటి ప్రాజెక్టును నిర్మించి కెసిఆర్ కుటుంబం మాత్రమే లబ్ధి పొందిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని అందులో భాగంగానే మేనిఫెస్టోలో రూపొందించిన విధంగా వాగ్దానాలను నెరవేర్చడం జరిగిందన్నారు. అలాగే రుణమాఫీ బోధన్ చక్కెర పార్టీ విషయంలో సైతం త్వరలో కార్యరూపం దాలుస్తుందని ప్రజలు ఈ విషయంలో ఎలాంటి సందేహం పడవద్దని ఆయన స్పష్టం చేశారు. జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి కేంద్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటు చేసే విధంగా చేతి గుర్తుకే ఓటు వేయాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, టీపీసీసీ డెలిగేట్ గంగా శంకర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడ్డాపల్లి గ్రామంలో మహిళా కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**ఎడపల్లి, మే 5 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలంలోని వడ్డాపల్లి గ్రామంలో ఆదివారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా మండల మహిళా కాంగ్రెస్ నాయకులు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు అంగపట్నం ప్రమీల, కాంగ్రెస్ పార్టీ ఎడపల్లి మండల జడ్పిటిసి, జిల్లా వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్ లతో పాటు ఎడపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్, మంగల్ పాడ్ మాజీ ఎంపీటీసీ బుడ్డ పోశెట్టి, ఒడ్డన్న, వడ్డాపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సునీత సరిదాస్ లు గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో కరపత్రంతో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్ వడ్డాపల్లి మహిళలతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారెంటీ కార్డుల గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

## కల్దుర్కి గ్రామంలో ముగిసిన అఖండ హరినామ సప్తహా



**బోధన్, మే 5 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో శ్రీ రామ హనుమాన్ మందిరం వద్ద గత వారం రోజు నుండి నిర్వహిస్తున్న అఖండ హరినామ సప్తహా ఆదివారం ముగిసింది. అందులో భాగంగా సంజయ్ మహారాజ్ (దేవు అలాంది ) భక్తులకు కీర్తన చెప్పడం జరిగింది. ప్రతీ ఒక్కరు దైవనామ స్మరణ చేస్తూ మన దేశాన్ని ధర్మాన్ని కాపాడాలని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బంటు సర్పంచ్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ప్రకాష్ పటేల్, గ్రామ పెద్దలు మహేందర్ రెడ్డి, రంజి మొగులయ్య, లక్ష్మన్ దిగంబర్ గురూజీ, పీరాజీ, ప్రసాద్ మహారాజ్, అశోక్, నాగ్ గొండ, మెంబర్ చందు, బాలు, రాము, శివ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**ఎడపల్లి, మే 5 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ మేనిఫెస్టోలో చెప్పినట్లు వాగ్దానాలను తీర్చడం జరిగింది అన్నారు. అలాగే ఆగస్టులో రైతు రుణమాఫీ చేయడంతో పాటు డిసెంబర్ లో బోధన్ చక్కెర ఫ్యాక్టరీని ప్రారంభించే విధంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఎంతో బాధ్యతగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తున్నారని వారు స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో జీవన్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎడపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు బంజ కామప్ప, మండల ప్రధాన కార్యదర్శి బొబ్బిలి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కంచర శ్రీనివాస్, అల్లుడిశ్రీనివాస్ గౌడ్, యాసాద రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేజిక్ రాజాకు మంత్రపురిలో సన్మానం



**గోదావరిఖని, మే 5, (జనంసాక్షి) :**శ్రీగౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ ఆదివారం మంథనిలోని శ్రీజానకిరామ కళ్యాణ వేదికలో నిర్వహించిన సంస్థ 4వ వార్షికోత్సవ వేడుకలు, జాతీయస్థాయి విశిష్ట ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవంలో స్థానిక ప్రముఖ కళాకారుడు మేజిక్ రాజాను ఘనంగా సన్మానించారు. కళా, సాహితీ రంగాలలో కవిగా, రచయితగా, వ్యాఖ్యాతగా, ఇంద్రజాల, మిమిక్రీ కళాకారుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా రాణిస్తున్నందుకుగాను సంస్థ నిర్వాహకులు దూడపాక శ్రీధర్, ప్రముఖ కవి, విమర్శకులు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, ఇతర అతిధులతో కలిసి ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఆయన ప్రతిభను కొనియాడుతూ అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పురం మంగ, పిట్టల రవిబాబు, వేణుగోపాల్ రావు, శ్రీనివాస్ గుప్తా, మేడగోని రాజమౌళి గౌడ్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులు బెందె నాగభూషణంగౌడ్

### కాంగ్రెస్‌లో చేరిక



**గోదావరిఖని, మే 5, (జనంసాక్షి) :**బీఆర్ఎస్ నాయకులు బెందె నాగభూషణంగౌడ్ కాంగ్రెస్‌లో చేరారు.రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆద్వర్యంలో గౌడజన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకులు బెందె నాగభూషణంగౌడ్ కాంగ్రెస్‌లో చేరారు.గౌడు వెంట గౌడ సంఘం నాయకులు కదిరే సత్తగౌడ్, రామ్మూర్తి, సత్తయ్య, చిత్రాల అశోక్, నాగేంద్ర, రాజేశం, నాని,రవి, ప్రతాప్, బాల కిషన్, సంపత్ రెడ్డి, మరియు కార్యకర్తలు 100 మంది చేరారు , మహంకాళి స్వామి, దేవేందర్ రెడ్డి. కార్యక్రమంలో కార్పొరేటర్ పూర్ణవిద్యా-లక్ష్మణ్‌గౌడ్, అభిద్, ప్రకాష్‌రెడ్డి,రఘుపతిరెడ్డి, రాజేందర్, శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు కాంగ్రెస్ నాయకులకు, ధన్యవాదాలు తెలిపారు.

## క్యాన్సర్ భాడితునికి హెల్పింగ్ హ్యాండ్స్ సాయం



**కమాన్ పూర్, (జనం సాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండల కేంద్రానికి చెందిన తోటపల్లి భూమయ్య క్యాన్సర్ తో బాధపడు తూ,శాస్త్ర చికిత్సలో తన నాలుకను వైద్యులు పూర్తిగా తొలగించగా.. పూర్తి వైద్యం కోసం 2లక్షల ఖర్చు అవుతుండగా, నిరుపేద కుటుంబానికి చెందిన వారు హెల్పింగ్ హ్యాండ్స్ సాయం కోరగా...భూమయ్య వైద్యం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ వారు.. నలుగురి సహాయాన్ని కోరుతూ,అందరి సహకారం తో రూ 1,06,800/- జమ చేయగా ఆ మొత్తాన్ని కమన్పూర్ ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భూమయ్య కుటుంబానికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ ఎస్సై మామిడాల చంద్రశేఖర్ హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీష్, మెడగోని విజయ్,మల్యాల విజయ్,సయ్యద్ జాకీర్, సీనియర్ జర్నలిస్టు జబ్బర్ ఖాన్, నారగోని సరిత, గీసగోని శ్రీనివాస్,ఐలి వెంకటేశం, రెడ్డి చైతన్య, ఇనగంటి రోహిత్ రావు, మల్యాల రమేష్, చెన్నూరి అభిలాష్, బుర్ర శ్రీనివాస్, కలువల రాకేష్, బొంగోని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బిజెపికి, బి.ఆర్.ఎస్ కు ఓటు అడిగే హక్కులేదు

### కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు మొలుగూరి సదయ్య

**జమ్మికుంట, మే 5 (జనం సాక్షి):** జమ్మికుంట పట్టణం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ మేనేజ్ మెంట్ కొ. ఆర్డినేటర్ మొలుగురి సదయ్య మాట్లాడుతూతెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజులు లోనే 5 గ్యారెంటీలు అమలు చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల తర్వాత రైతులకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తాం అని మాటిచ్చా రన్నారు.బిజెపి ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాల్లో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు నల్లధనాన్ని బయటికి తీసి పేద ప్రజల బ్యాంక్ అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం గారడి మాటలతో అధికారం వచ్చిన తర్వాత ఆ ఊసే ఎత్తడం లేదు. మతతత్వ పార్టీని మతోన్మాదిని బిజెపిని ఓడిస్తేనే పేద ప్రజలకు సమన్యాయం జరుగుతుందని మోడీ ప్రభుత్వం పేదవాడికి న్యాయం చేయలేదు అని కేవలం అదానికి అంబానికి కార్పొరేట్ సంస్థల వారికి బిజెపి ప్రభుత్వం చేయూతనిస్తుందని అన్నారు.అందుకే కేంద్రంలో సీట్లు వస్తాయిని ,ఇండియా కూటమి తో ప్రభుత్వం ఏర్పడుతుందని పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని చిత్తుచిత్తుగా ఓడించాలని మొలుగూరి సదయ్య ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఎంపీగా వెలిచాల రాజేందర్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించాలి



**సైదాపూర్ (జనం సాక్షి )మే 5**పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్ నాయక్ రాయికల్ తండ గన్ పూర్ తండా నల్లని తండా గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ చేసిన పనులను వివరిస్తూ మహిళలకు ఉచిత బస్సు ఉచిత కరెంటు ఆగస్టు వరకు 500 రూపాయలు బోనస్ రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని వారు అన్నారు అలాగే రాజేందర్ రావు గెలిపిస్తే మనకు ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అని అన్నారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భానోత్ తిరుపతి నాయక్ గ్రామ శాఖ అధ్యక్షులు కిషన్ నాయక్ వేణు నాయక్ రాజేందర్ నాయక్ సురేష్ నాయక్ కార్యకర్తలు పాల్గొనడం జరిగిందిలి

# ఎన్నికల్లో ఇచ్చిన హామీను నెరవేరుస్తా

## ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రొద్దుటూరు వినయ్ రెడ్డి



**ఆర్మూర్, మే 5 ( జనం సాక్షి):**జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తూ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక దృష్టి సారించి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని పివిఆర్ భవన్లో విలేకరులతో ఇష్టగోష్టిగా మాట్లాడుతూ అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ గత కాంగ్రెస్ హయాంలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు చేకూరయని చెప్పారు. బిఆర్ఎస్ పాలనలో ఆర్మూర్ జర్నలిస్టులకు చేసిందేమీ లేదని వారన్నారు. అతికొద్ది రోజుల్లోనే గతంలో ఇచ్చిన ఇండ్ల స్థలాలకు సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తూ, విద్యుత్ లైను అమలు అయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ప్రభుత్వ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు, ఇప్పటివరకు ఎటువంటి లబ్ధి పొందని వారికి యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తానని మాట ఇచ్చారు. గతంలో అమలు చేసిన ఇళ్ల స్థలాలను జర్నలిస్టులు కాంగ్రెస్ నాయకులతో కలిసి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజి గ్రంథాలయ చైర్మన్ మార చంద్రమోహన్, ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ వన్నెలదేవి అయ్యప్ప శ్రీనివాస్, మాజి మున్సిపల్ చైర్మన్ సంజయ్ సింగ్ బబ్ల్యు, ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు సాయి బాబా గౌడ్, మామిడిపల్లి మాజి సర్పంచ్ మారుతి రెడ్డి, కౌన్సిలర్ లు కొంతం మురళి, చిట్టి రెడ్డి, రాజు భాయ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో అమ్దాపూర్ ఎంపీటీసీ కాంగ్రెస్ లో చేరిక



**బోధన్, మే 5 ( జనంసాక్షి ) :** బోధన్ మండలంఎంపీటీసీ బొమ్మిల్ల అంజమ్మ ఆదివారం గులాబీ గూటి నుండి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీటీసీతో పాటు గొల్లగా మారుతీ, బూర్ల గణపతి, నిరడి సాయిలు (కాంట్రాక్టర్), ఉల్లెంగా నర్సయ్య, గుండ ప్రకాష్, కరోళ్ళ జనార్దన్, ఈశ్వర్, బేగారి లక్ష్మణ్, బసుసుధాకర్, నస్కంటి బుమేష్, బెగారి సాయిలు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డీ గంగాధర్, ఎబి పల్లన్న, వంజరి రుమాజీ, జయా నాగన్న, బద్రప్పరత్నకర్, నగ్గరి గంగాధర్, బాలగం రమేష్, చాకలి లింగం, గుండ గంగాధర, మనజిగారీ సాయి రెడ్డి, నర్ర సుదర్శన, సంజీవ్ రెడ్డి, పెద్ద గంగారాం, గుర్ల సుదర్శన్, రఫీ, గుండ్ల భూమేష్, కునేంటీ రాజు, గిర్ని సతీష్, క్రిష్ణ, వెంకటేష్, జీవన్, బొర్రా సంతు, నాగరాజు, అజ్జ ప్రవీణ్, సందీప్, కరోల్ల సాయి, జయరాజు, పెద్ద సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# మార్పు తెస్తారని నమ్మి ఓటేస్తే మోసం చేశారు

## ప్రజా ఆశీర్వాద సభలో మాజీ మంత్రి హరీష్ రావు



**చందుర్తి (జనం సాక్షి):** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పిన మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు ఓటేస్తే ఇప్పటి తెలంగాణ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేసిందని హరీష్ రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మల్యాల గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా పార్లమెంటు అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ తో కలిసి హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు తెలంగాణ ప్రభుత్వ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ఉన్నప్పుడు 24 గంటల కరెంటు వచ్చేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కరెంటు కోతలతో మోటార్లు కాలుతున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇచ్చే కెసిఆర్ కిట్టు బంద్ చేశారని, ఊళ్ళలో సాగునీరు, తాగునీరు కష్టాలు వచ్చాయని, కల్యాణ లక్ష్మి ద్వారా కూడా లక్ష వచ్చేది కాగా అది కూడా జాడ లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా తులం బంగారం కూడా ఇప్పటివరకు ఇచ్చారా అని ప్రశ్నించారు. సిమెంటు, స్టీల్ తో పాటు నిత్యవసర ధరలు పెరిగాయని ,కాంగ్రెస్ పార్టీ అప్పుడు ఇచ్చిన వంద రూపాయల బాండ్ పేపర్లు అగ్రిమెంట్ బౌన్స్ అయ్యాయన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి మళ్ళీ దేవుళ్ళపై ఒట్టు పెట్టడం మొదలు పెట్టాడని, ఆరు గ్యారంటీలు 100 రోజుల్లో అమలు చేస్తారని 150 రోజులైనా గ్యారంటీలు అమలు చేయకుండా చేతులెత్తేశారన్నారు. డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ చేస్తారని చెప్పి ఇప్పుడు ఆగస్టు 15 అంటున్నారని, సీఎం రేవంత్ రెడ్డి ఏ గుడి దగ్గరికి పోతే ఆ గుడి దగ్గర దేవుని పైన ఒట్టు వేస్తున్నాడని వారి మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. మహాలక్ష్మి ద్వారా మహిళలకు 2500 రూపాయలు ఇస్తానని చెప్పినట్లు ఇస్తున్నాడా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా ప్రజల తరపున ప్రశ్నించే గొంతు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ ను ఎంపీ గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నర్సింహారావు, టెక్స్ టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, జడ్పీ చైర్మన్ అరుణరాఘవరెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, ఎంపీపీలు లావణ్య రమేష్, స్వరూప మహేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎల్లయ్య, తిరుపతి, దేవయ్య, సెస్ డైరెక్టర్ లు తిరుపతి, శ్రీనివాస్ రావు, కమలాకర్, మనోహర్ రెడ్డి, బీఎన్ రావు, అశోక్, పెంటయ్య, రాజు, శ్రీనివాస్, ఆనందం, అనీల్, రవి తదితరులు పాల్గొన్నారు.

# హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించండి



**రుద్రంగి మే 05 ( జనం సాక్షి)**సబ్బండ వర్గాల అభివృద్ధి రేవంత్ రెడ్డి ధ్యేయం అని తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ నేతృత్వంలో భారత ప్రధానిగా రాహుల్ గాంధీని చేయడమే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల లక్ష్యం అని, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు. రాజేందర్ గెలుపు కోసం, ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలనీ. రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా శనివారం రోజున దుకాణ సముదాయాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఆది శ్రీనివాస్ ను ఎమ్మెల్యే గా ఏలాగైతే కష్టపడి గెలిపిచ్చుకున్నామో అదే విదంగా ఎంపీగా వెలిచాల రాజేందర్ రావు ను గెలిపించాలని కోరారు. బిజెపి అభ్యర్థి బండి సంజయ్, బిఆరెస్ అభ్యర్థి వినోద్ కుమార్, రుద్రంగి మండలానికి చేసిన అభివృద్ధి ఏమి లేదని అన్నారు. బిజెపి బిఆరెస్ పార్టీలు చెప్పే మాయమాటలు నమ్మి ఓట్లు వేస్తే మోసపోతామని అన్నారు. ప్రజలకు అండగా ఉండే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. ఎంపీగా రాజేందర్ రావు ను గెలిపిస్తే ఎమ్మెల్యే ఎంపీ నిధులతో మండలాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. 10 ఏళ్ల బిజెపి టిఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదని మోడీ తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చాడని అన్నా రు. టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అప్పుల గొప్పగా మారిందని అన్ని దోచుకొని తెలంగాణను నిర్వీర్యం చేశారని విమర్శించారు. హస్తం గుర్తుకు ఓటేసి రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గట్ల మీనయ్య, డిసిసి కార్యదర్శి చేలకల తిరుపతి, మాజీ సర్పంచ్ తర్రే ప్రబలత మనోహర్, మండల ఉపాధ్యక్షుడు తర్రే మనోహర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, నాయకులు గడ్డం శ్రీనివాస్, ఎర్రం గంగ నరసయ్య, గండి నారాయణ, ఇప్ప మహేష్, మాడిశెట్టి అభిలాష్, తర్రె లింగం, సూర యాదయ్య, , ధర్నా మల్లేశం, వడ్ల నారాయణ, పూధరి మహిపాల్ , దెయ్యాల శ్రీనివాస్, అక్కెనపల్లి శ్రీనివాస్, కేసిరెడ్డి నర్సిరెడ్డి, పిడుగు లచ్చిరెడ్డి దుబ్బాక గంగాధర్, గుగ్గిల వెంకటేష్, గంధం మనోజ్ దాసరి గంగరాజం , ఎర్రం రాజలింగం, దేవల దిలీప్, సన్నీ తదితరులు పాల్గొన్నారు

# ముత్తారం ఎంపీపీ వేధింపులకు గురి చేస్తున్నాడు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ ముత్తారం మండలం ఎంపీపీ జక్కుల ముత్తయ్య వేధిస్తున్నాడని సీతంపేట గ్రామానికి చెందిన అన్నం రాయమల్లు ఆరోపించారు. ఆదివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. తన భూమికి సంబంధించి గౌరవ హై కోర్టు నుండి ఆదేశాలు ఉన్న కూడా, తన భూమిలో వ్యవసాయం చేయకుండా అడ్డు పడుతున్నాడని, ఎంపీపీ ముత్తయ్య తనపై కేసులు పెట్టి వేధిస్తున్నాడని అన్నారు. తన నుండి కొంత నగదు అప్పుగా తీసుకున్న ఎంపీపీ మొత్తం నగదు ఇప్పటికీ ఇవ్వలేదని, అడిగితే నాపై బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నాడని వాపోయారు. తన భూమికి సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నట్లు తెలిపారు. ఇదే సందర్భంలో సంబంధిత అధికారులు తక్షణం తనకు న్యాయం చేయాలని అన్నం రాయమల్లు కోరుతున్నారు.